RNI: APTEL/2013/54506

# నేటి ప్రస్థానం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | ఆదివారం 14-6-2026 | సంచిక: 13 | సంఖ్య: 258 పేజీలు: 4 | వేలు: 5/- | ఎడిటర్: సందీప్ గౌడ్ వి







## మనకు ఎల్ ని'నో'!

- హిందూ మహా సముద్రంలో అరుదైన వాతావరణ పరిస్థితి
- దేశంలో ఎల్ నినో ప్రభావాన్ని అడ్డుకునే అవకాశం
- 'ఇండియన్ నినో'గా పిలుస్తున్న శాస్త్రవేత్తలు
- రుతుపవన గాలుల్ని మనవైపు బలంగా నెట్టే చాన్స్
- సాధారణ వర్షాలు కురుస్తాయనే అంచనాలు

పసిఫిక్ మహాసముద్రంలో తీవ్రమైన 'సూపర్ ఎల్ నినో'పరిస్థితులు ఏర్పడినట్లు శాస్త్రవేత్తలు ధ్రువీకరించారు. దీనివల్ల సాధారణంగా భారతదేశంలో నైరుతి రుతుపవనాలు బలహీనపడి, వర్షాలు తగ్గిపోయి తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉంది. కానీ ప్రస్తుతం ఆ ముప్పు తప్పే అవకాశం ఏర్పడింది.

2లో

### తుని బాలిక అదృశ్యం ఘటనపై

## పవన్ కల్యాణ్ ఆరా...

### ఆధారం అనుకున్న పెంపుడు కుక్క మృతి

- వారం రోజులు గడిచినా ఆచూకీ లభించకపోవడంతో తీవ్రత పెంచాలని ఆదేశం
- గాలింపు చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాల సేవలు వినియోగించుకోవాలని సూచన
- ఇప్పటికే 400 మంది సిబ్బందితో గాలిస్తున్నట్టు పవన్‌కు వివరించిన ఎస్పీ

అటవీ నిపుణుల సాయంతో పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా జల్లెడ పట్టాలని సలహా కాకినాడ జిల్లా, తుని మండలం సీహెచ్ అగ్రహారంలో వారం రోజుల క్రితం అదృశ్యమైన బాలిక జ్ఞానేశ్వరి ఆచూకీని వీలైనంత వేగంగా



2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్..

- సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి
- ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని






## తృణమూల్ పార్టీలో కొనసాగుతున్న సంక్షోభం

- సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్
- టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో చేరిక
- యూటర్న్ తీసుకున్న మరో ఎంపి కళ్యాణ్ బెనర్జీ
- అభిషేక్ బెనర్జీ తన కొడుకు లాంటి వాడంటూ కితాబు

న్యూఢిల్లీ: తృణమూల్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో తలెత్తిన సంక్షోభం కొనసాగుతోంది. మరోవైపు అంతర్గత వ్యవహారాలు క్షణక్షణానికి మారుతూ ఉత్కంఠ రేపుతున్నాయి. పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీకి తాజాగా ఆ పార్టీ సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్ షాక్ ఇచ్చారు. టీఎంసీ తిరుగుబాటు ఎంపీల గ్రూపులో శనివారంనాడు చేరారు. అనంతరం మరో అసమ్మతి ఎంపీ శతాబ్ది రాయ్‌తో కలిసి కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఆయన నివాసంలో కలిశారు.



## బీఆర్ఎస్, బీజేపీ మిలాఖత్

- హరీశ్‌రావు లేఖ రాస్తే కిషన్‌రెడ్డి స్పందిస్తున్నారు: డిప్యూటీ సీఎం భట్టి
- సింగరేణికి నష్టం చేసింది బీఆర్ఎస్ సర్కారే
- ఇద్దరు ప్రైవేటు వ్యక్తుల కోసంసంస్థ రూ.వేల కోట్లు కోల్పోయింది
- బాసర టు భద్రాచలం దాకా ఆధ్యాత్మిక కారిడార్

మంచిర్యాల: గత బీఆర్ఎస్ నాయకత్వం, బీజేపీ కలిసి సింగరేణికి నష్టం చేసి, ఇప్పుడు ఇద్దరూ మిలాఖత్ అయి దొంగే దొంగ అన్నట్టుగా నాటకాలు ఆడుతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. దోపిడీదారులు, కుట్రలు చేసే వారి నుంచి సింగరేణి ఆస్తులు, వనరులను కాపాడతామని చెప్పారు. శనివారం మంచిర్యాల జిల్లాలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలసి ఆయన దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి, మంచిర్యాలలోని విశ్వనాథ ఆలయాల అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అంతకుముందు 335 మందికి సింగరేణి కారుణ్య నియామక పత్రాలు అందజేసే కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు.

2లో

### కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు: వైఎస్ షర్మిల

- సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అయిందన్న షర్మిల
- అప్పులు చేయడంలో ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని ఎద్దేవా
- పాలన అంతా మాయాబజార్ లా కనిపిస్తోందని విమర్శ

2లో

### ఆ ఎమ్మెల్యేల కోసం సీఎం విజయ్ 'షాపింగ్' చేస్తున్నారు: స్టాలిన్ ఎద్దేవా

- విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం బీజేపీకి జిరాక్స్ కాపీ అని ఎద్దేవా
- అన్నాడీఎంకే ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ ప్రతిపక్షాన్ని బలహీనపరుస్తున్నారని ఆగ్రహం
- టీవీకే కార్యకర్తల నుంచి మహిళలకు రక్షణ కల్పించాలన్న స్టాలిన్
- ప్రభుత్వాన్ని కూల్చే ఉద్దేశం తమకు లేదని స్పష్టీకరణ

## పెట్టుబడులే లక్ష్యం..

### రేపు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

### సింగపూర్ పర్యటనలో కీలక భేటీలు

- సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం
- అమరావతి నిర్మాణంపై సుర్బానా జురాంగ్ సంస్థతో చర్చలు
- 2026 సీఐఐ భాగస్వామ్య సదస్సు రోడ్‌షోలో పాల్గొననున్న ముఖ్యమంత్రి




ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్‌లో పర్యటించనున్నారు. జూన్ 14 నుంచి సాగే ఈ పర్యటనలో రాష్ట్రానికి, ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు సమీకరించడంపై ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇందుకోసం రేపు ఉదయం బెంగళూరు నుంచి ఆయన సింగపూర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

## రాష్ట్రంలో కేటీఆర్‌కే స్థానం లేదు

- మా స్థానం గురించి ఏం మాట్లాడతారు?
- కాంగ్రెస్ పార్టీకి పోటీయే లేదు.. మళ్లీ మాదే అధికారం
- మీడియాతో ఇష్టాగోష్టిలో పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్

హైదరాబాద్: తెలంగాణలో ఆయనకే స్థానం లేదని, ఇక మా స్థానం గురించి కేటీఆర్ ఏం మాట్లా డతారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ ఎద్దేవా చేశారు. వాళ్లు మూడో స్థానంలో ఉన్నారని, అందుకే మేం మూడో స్థానంలోకి వెళ్తామని



2లో

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిన అంగన్వాడీలకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్!

- వారి స్థానంలో కొత్త నియామకాలు జరగకపోతే తిరిగి విధుల్లోకి అవకాశం
- అంగన్వాడీల సంక్షేమమే తమ ప్రాధాన్యత అని మంత్రి సీతక్క వెల్లడి
- వేలాది మంది కార్యకర్తలు, సహాయకులకు లభించిన భరోసా



## కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు: వైఎస్ షర్మిల




ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో... ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన 'సూపర్ సిక్స్' వాగ్దానాలు రెండేళ్ల పాలనలో పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యాయని ఆమె దుయ్యబట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని, కేవలం అప్పులు చేయడంలోనే ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని షర్మిల ఎద్దేవా చేశారు. 'పబ్లిసిటీ పీక్.. పాలన వీక్', 'అప్పులు ఫుల్.. అభివృద్ధి నిల్' అని విమర్శించారు. ప్రస్తుత పరిపాలన అంతా ఒక 'మాయాబజార్'లా కనిపిస్తోందని, ప్రజలను భ్రమల్లో ముంచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తామన్న హామీ ఎటు పోయిందని నిలదీశారు. బుట్టెడు ఆశలు చూపి ప్రజల నుంచి ఓట్లు దండుకున్న ఎన్డీయే నేతలు, అధికారంలోకి వచ్చాక కేవలం గుప్పెడు హామీలను కూడా సరిగ్గా అమలు చేయలేకపోయారని ఆరోపించారు. ప్రజలను దారుణంగా వంచించిన ఈ ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.

## ఆ ఎమ్మెల్యేల కోసం సీఎం విజయ్ 'షాపింగ్' చేస్తున్నారు: స్టాలిన్ ఎద్దేవా

తమిళనాడులో అధికారంలో ఉన్న తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వం, ముఖ్యమంత్రి విజయ్ తీరుపై డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. టీవీకే సర్కార్ బీజేపీకి 'జిరాక్స్ కాపీ'లా మారిందని, అన్నాడీఎంకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి కొనుగోలు చేస్తూ ప్రతిపక్షాన్ని బలహీనపరిచే కుట్రకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. శనివారం చెన్నైలోని అన్నా అరివాలయంలో జరిగిన డీఎంకే మహిళా విభాగం సమావేశంలో స్టాలిన్ ప్రసంగించారు. ఇతర రాష్ట్రాల్లో బీజేపీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక వ్యూహాలనే తమిళనాడులో టీవీకే ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి విజయ్ అన్నాడీఎంకే ఎమ్మెల్యేల కోసం 'షాపింగ్' చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికలు ముగిసి 21 రోజులు కూడా గడవకముందే, వేలికి ఉన్న సిరా గుర్తు చెరగకముందే నలుగురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరారని, వారికి ఎలాంటి ఆఫర్ ఇచ్చి చేర్చుకున్నారని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావిస్తూ, శ్రీవైకుంఠంలో జరిగిన ఒక లైంగిక వేధింపుల ఘటనను స్టాలిన్ ఉదహరించారు. ఈ కేసులో బాధితురాలు టీవీకే సభ్యురాలైతే, నిందితులు కూడా అధికార పార్టీకి చెందిన వారని ఆయన ఆరోపించారు. అయితే, నిందితులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, బాధితురాలినే పార్టీ నుంచి తొలగించడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. టీవీకే కార్యకర్తల నుంచి మహిళలకు రక్షణ కల్పించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. గతంలో టీవీకే ప్రభుత్వంపై తాను చేసిన వ్యాఖ్యలను కొందరు వక్రీకరించారని స్టాలిన్ స్పష్టం చేశారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇద్దామని భావించినప్పటికీ, ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు తనను మౌనంగా ఉండనివ్వడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని కూల్చడం తమ ఉద్దేశం కాదని, బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా డీఎంకే తన పాత్రను పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో డీఎంకేను తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి మహిళా కార్యకర్తలు అంకితభావంతో కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో కేటీఆర్‌కే స్థానం లేదు

అంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పోటీనే లేదని, మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'కేసీఆర్ బస్సు యాత్ర, కేటీఆర్ పాదయాత్ర చేస్తామంటున్నారు. యాత్రలు చేయడంలో తప్పులేదు. వైఎస్సార్ పాదయాత్ర, రాహుల్‌గాంధీ భార త్ జోడో యాత్రలు దేశ చరిత్రను మలుపు తిప్పా యి. కానీ వీళ్లు ఏమని యాత్రలు చేస్తారు? యాత్ర లో ప్రజలకు ఏం చెప్తారు? అయినా వీళ్లు యాత్రలు చేస్తే ఆదరించేవారు ఎవరు? అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో చేసిన ఆర్థిక విధ్వంసం, భూదోపిడీ, అస్తవ్యస్త పాలన, రైతుల ఆత్మహత్యలపై ప్రజలకు వివరణ ఇచ్చి వీళ్లు యాత్రలు చేయాలి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏదైనా మాట్లాడొచ్చు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ, బీజేపీ ఫాసిస్టు విధా నాలపై కేటీఆర్ స్పందించాలి'అని పేర్కొన్నారు. రూ.వేల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగిందని కిషన్‌రెడ్డి అంటున్నారు. ఆయనే కేంద్ర బొగ్గు మంత్రి కదా? ఏం కుంభకోణం జరిగిందో విచారణ చేసి దోషులెవరో తేల్చవచ్చు కదా. ఈసారి బీజేపీకి ఉన్న 8 మంది ఎంపీలు ఓడిపోతారు. అసలు వీళ్లు రాష్ట్రానికి ఏం చేశారని మళ్లీ గెలుస్తారు? బీజేపీ అనే దుష్టసంహారం కోసమే కాంగ్రెస్ పార్టీలో విలీనం అయ్యేందుకు జాతీయ స్థాయిలో పార్టీలు ముందుకొస్తున్నాయి. దేశ ప్రజల హక్కుల రక్షణ కోసం ఏం చేయాలన్నదానిపై ఇటీవల ఏఐసీసీ సమావేశంలో చర్చించారు. ఆ మేరకు ఈ నెల 24 నుంచి దేశవ్యాప్త కార్యాచరణ ఉంటుంది.'అని మహేశ్‌గౌడ్ స్పష్టం చేశారు.

**పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు సరికాదు..**

'రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం సరైంది కాదు. అసలు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిందే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి కదా? రాష్ట్రం ఇవ్వాలని అడిగింది, ఇచ్చింది మేమే. అయినా ఏ రోజూ ప్రాంతీయ తత్వాలను ఉసిగొల్పి అమాయక విద్యార్థుల జీవితాలతో ఆడుకోలేదు.

**లీకు వీరులెవరో సీఎం తేలుస్తారు**

పీసీసీ అధ్యక్షుడిగా ఎలా ఉండాలో నాకు తెలుసు. 40 ఏళ్లలో నేను నేర్చుకుంది అదే. తప్పు చేయనంతవరకు నేను భయపడేది లేదు. మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ దిగజారి ప్రవర్తించింది. రిటర్నింగ్ అధికారి ఆర్ఎస్ఎస్, బీజేపీ కార్యకర్తలా వ్యవహరించి ఇలా చేశారు. ఆయన్ను ఉరితీసినా తప్పు లేదు. కాంగ్రెస్ పార్టీ వారే సమాచారం ఇచ్చారని అనడంలో వాస్తవం లేదు. అయినా లీకు వీరులు, గ్రీకు వీరులెవరైనా ఉంటే సీఎం విచారణ జరిపి తేలుస్తారు. మీనాక్షి విషయంలో కోర్టుకు వెళతాం..'అని పీసీసీ చీఫ్ తెలిపారు.

# పెట్టుబడులే లక్ష్యం..

ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పలువురు ఉన్నతాధికారులు కూడా ఈ పర్యటనకు వెళ్లనున్నారు. పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో పాటు ఆ దేశ ఉప ప్రధాని, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్, విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, హోం మంత్రి షణ్ముగమ్ వంటి కీలక నేతలతో సమావేశమవుతారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వ విధానాలను వారికి వివరించనున్నారు. తొలుత సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో భేటీ అయి పర్యటన అజెండాపై చర్చిస్తారు. పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు గూగుల్ క్లౌడ్, జీఐసీ, వైసీహెచ్ లాజిస్టిక్స్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ కానున్నారు. స్టార్టప్ వెంచర్ క్యాపిటలిస్టులతో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ అధ్యక్షుడితోనూ సమావేశమై విద్యా రంగంలో భాగస్వామ్యంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో అత్యంత కీలకమైన అంశం రాజధాని అమరావతి. రాజధాని మాస్టర్ ప్లాన్ రూపొందించిన సుర్బానా జురాంగ్ సంస్థ ప్రతినిధులతో అమరావతి ప్రణాళికపై ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. పర్యటనలో భాగంగా 'వరల్డ్ సిటీస్ సమ్మిట్'లో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం 2026లో విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సన్నాహకంగా ఏర్పాటు చేసిన బిజినెస్ రోడ్‌షోలో చంద్రబాబు పాల్గొంటారు. పర్యటన ముగించుకుని 16న రాత్రి 10 గంటలకు ఆయన తిరిగి స్వదేశానికి రానున్నారు. ముఖ్యమంత్రి వెంట పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, సీఆర్డీఏ అధికారుల బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంటుంది.

## బీఆర్ఎస్, బీజేపీ మిలాఖత్

హరీశ్‌రావు పదేళ్లు మంత్రిగా పని చేసి రోజుకో అబద్ధం చెబుతూ అబద్ధాల రావుగా మారారని భట్టి ఎద్దేవా చేశారు. కేంద్రమంత్రిగా ఉండి కిషన్‌రెడ్డి సింగరేణికి ఏం చేశారని ప్రశ్నించారు. సంస్థపై కుట్రపూరితంగా హరీశ్‌రావు లేఖ రాస్తే, కిషన్‌రెడ్డి స్పందిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఇద్దరు ప్రైవేటు వ్యక్తుల కోసం రెండు బ్లాక్‌లను సంస్థకు రాకుండా చేశారని ఆరోపించారు. కోయగూడెం బ్లాక్ వేలంలో పాల్గొనకపోవడంతో రూ.29,106 కోట్ల విలువైన 67 మిలియన్ టన్నుల బొగ్గును సంస్థ కోల్పోయిందన్నారు. దీంతో సంస్థకు వచ్చే రూ.19,360 కోట్ల లాభం చేజారిపోయిందని మండిపడ్డారు. ఎనిమిదేళ్లు మైనింగ్ చేసే సత్తుపల్లి బ్లాక్ 3లో 32 మిలియన్ టన్నుల బొగ్గు ఉండగా, వేలంలో పాల్గొనక రూ.10,032 కోట్ల నష్టం వాటిల్లిందని, రూ.2,624 కోట్ల నికర లాభాన్ని సింగరేణి నష్టపోయిందన్నారు. సింగరేణి. 'మారుపేర్ల'సమస్యపై ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు.

**గోదారి పుష్కరాలు, ఆలయాలకు రూ.3 వేల కోట్లు**

పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 37 రోజుల్లోనే నిధుల మంజూరు చేసి గూడెం సత్యనారాయణస్వామి ఆలయానికి రూ.70 కోట్లతో పనులు ప్రారంభించామని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి రూ.2,216 కోట్లు మంజూరు చేశామన్నారు. గోదావరి పుష్కరాల కోసం అవసరమైన వసతులు, ఘాట్ల నిర్మాణం కోసం ప్రభుత్వం మరో రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గోదావరి పరీవాహక ఆలయాల అభివృద్ధికి బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న పుణ్యక్షేత్రాలను రూ.802 కోట్లతో సుందరీకరించి, ఆధ్యాత్మిక కారిడార్‌గా వృద్ధి చేస్తామన్నారు. ఈ పర్యటనలో గూడెం గుట్ట ఆలయ అభివృద్ధికి రూ.70కోట్లు, మినీ ఎత్తిపోతల పథకానికి, మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల ఆఫీసులకు రూ.1.40కోట్లు, విశ్వనాథ ఆలయం అభివృద్ధికి రూ.3 కోట్లతో పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు కె.ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వినోద్, రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణరావు, రామ్‌దాస్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొన్నారు.

## తుని బాలిక అదృశ్యం ఘటనపై పవన్ కల్యాణ్ ఆరా...

కనుగొనాలని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై ఆయన శనివారం కాకినాడ జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి, గాలింపు చర్యల పురోగతిని సమీక్షించారు. వారం రోజులు గడుస్తున్నా బాలిక ఆచూకీ లభించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన ఆయన, దర్యాప్తును మరింత ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విషయంపై ఆయన పలుమార్లు పోలీసు ఉన్నతాధికారులతో చర్చించారు. ప్రస్తుతం పోలీసు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు నిర్వహిస్తున్న గాలింపు చర్యలకు అదనంగా మరిన్ని బృందాలను రంగంలోకి దించాలని పవన్ కల్యాణ్ సూచించారు. ముఖ్యంగా, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) సేవలను కూడా వినియోగించుకోవాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాలిక ఇంటి పరిసరాల్లో దట్టమైన అటవీ ప్రాంతం ఉన్నందున, ఆ ప్రాంతంలో విస్తృతంగా జల్లెడ పట్టాలని తెలిపారు. అడవుల్లో తిరగడంలో నైపుణ్యం ఉన్న నిపుణులు, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నైట్ వాచర్లు, బేస్ క్యాంప్ వాచర్ల సహాయం తీసుకోవడం ద్వారా గాలింపును మరింత ప్రభావవంతంగా మార్చాలని సలహా ఇచ్చారు. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ చేపడుతున్న చర్యలను డిప్యూటీ సీఎంకు వివరించారు. బాలిక ఆచూకీ కోసం ఇప్పటికే 400 మందికి పైగా సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారని తెలిపారు. అత్యాధునిక డ్రోన్ల సహాయంతో అణువణువూ గాలిస్తున్నామని, బాలిక ఇంటి చుట్టుపక్కల ఉన్న 38 సీసీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలించామని ఆయన పవన్ కల్యాణ్‌కు తెలియజేశారు. డిప్యూటీ సీఎం ఆదేశాల నేపథ్యంలో గాలింపు చర్యలను మరింత విస్తృతం చేసి, అదనపు బలగాలను సమీకరించి, బాలికను సురక్షితంగా గుర్తించేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ఉన్నత స్థాయి నుంచి వస్తున్న పర్యవేక్షణతో ఈ కేసు దర్యాప్తులో మరింత వేగం పుంజుకుంది. చిన్నారి జ్ఞానేశ్వరి కేసులో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బాలిక ఆచూకీ కనుగొనడంలో పోలీసులకు కీలక ఆధారంగా నిలుస్తుందని భావించిన కుటుంబం పెంపుడు కుక్క మరణించింది. దీంతో ఈ కేసు దర్యాప్తులో పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లయింది. తుని మండలం దొండవాక పంచాయతీ పరిధిలోని సీహెచ్ అగ్రహారంలో నివసిస్తున్న సుంకర గణేష్, భవానీ దంపతుల కుమార్తె జ్ఞానేశ్వరి జూన్ 6వ తేదీన ఇంటి వద్ద ఆడుకుంటూ అదృశ్యమైన విషయం తెలిసిందే. పాపతో పాటు వారి పెంపుడు కుక్క కూడా కనిపించకుండా పోయింది.

## మనకు ఎల్ ని'నో'!

(మొదటి పేజీ తరువాయి)

హిందూ మహాసముద్రంలో ఏర్పడుతున్న ఒక అరుదైన వాతావరణ పరిస్థితి మనల్ని కాపాడనున్నట్టు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఆ పరిస్థితినే శాస్త్రవేత్తలు 'పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్' (పాజిటివ్ ఐఓడీ) లేదా 'ఇండియన్ నినో'అని పిలుస్తున్నారు. ఏమిటీ పాజిటివ్ ఐఓడీ?: హిందూ మహాసముద్రం తూర్పు, పశ్చిమ భాగాల మధ్య ఉష్ణోగ్రతల్లో వచ్చే మార్పునే 'ఐఓడీ'అంటారు. ఈ పరిస్థితులో పశ్చిమ భాగం (భారత్/ఆఫ్రికా వైపు) సముద్రపు నీరు సాధారణం కంటే బాగా వేడెక్కుతుంది. దీనివల్ల భారీగా తేమతో కూడిన మేఘాలు ఏర్పడతాయి. తూర్పు భాగం (ఇండోనేసియా వైపు)లో నీరు సాధారణం కంటే చల్లబడుతుంది. పసిఫిక్‌లోని ఎల్ నినో మన దేశానికి వచ్చే రుతుపవన గాలులను వెనక్కి లాగేస్తుంటే.. హిందూ మహాసముద్రంలోని 'ఇండియన్ నినో'ఆ గాలులను అంతే బలంగా మన దేశం వైపు నెడుతుంది. ఫలితంగా ఎల్ నినో తెచ్చే పొడి గాలులు తటస్థంగా మారి, దేశంలో సాధారణ వర్షాలు కురుస్తాయని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. 1997 నాటి వాతావరణ అద్భుతం!: ఇలాంటి పరిస్థితి 1997లోనూ చోటు చేసుకుంది. ఆ ఏడాది.. శతాబ్దంలోనే అత్యంత బలమైన ఎల్ నినో రావడంతో భారత్‌లో తీవ్ర కరువు ఖాయమనే అంచనాలు వెలువడ్డాయి. కానీ సరిగ్గా అదే సమయంలో హిందూ మహాసముద్రంలో ఏర్పడిన బలమైన 'పాజిటివ్ ఐఓడీ'... ఎల్ నినో ప్రభావాన్ని పూర్తిగా తిప్పికొట్టింది. ఆ ఏడాది కరువు రాకపోగా.. దేశంలో సాధారణం కంటే 2 శాతం ఎక్కువే వర్షాలు కురిశాయి. వాస్తవానికి ఎల్ నినో వచ్చిన ప్రతిసారీ దేశంలో కరువు రావాలనేమీ లేదు. అయితే ఈ ఏడాది మనకు 'ఇండియన్ నినో'రక్షణగా నిలవబోతున్నదన్న అంచనాలు, భారతీయ రైతాంగానికి, సాధారణ ప్రజలకు ఇది పెద్ద ఊరట అనే చెప్పాలి.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిన అంగన్వాడీలకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్!

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ పదవులకు రాజీనామా సమర్పించి, ఎన్నికల్లో ఓటమి చెందిన అంగన్వాడీ టీచర్లు, సహాయకులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. సదరు పోస్టుల్లో ఇప్పటి వరకు కొత్త నియామకాలు జరగని పక్షంలో, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జూన్ 13న అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలనే ఆకాంక్షతో ఉద్యోగాలను సైతం త్యాగం చేసిన అంగన్వాడీ సిబ్బందికి ప్రభుత్వ నిర్ణయం పెద్ద ఊరటనిచ్చింది. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, సదరు స్థానాలు ఖాళీగా ఉన్న పక్షంలో వారిని తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈ నిర్ణయంపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క స్పందిస్తూ, అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేయడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందించడంలో అంగన్వాడీల పాత్ర కీలకమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35,781 అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తూ, ఎన్నికల్లో పోటీ చేసి పరాజయం పాలైన వారికి తిరిగి ఉపాధి లభించనుంది. ఇది వారి జీవనోపాధికి భరోసా కల్పించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో అమలవుతున్న పౌష్టికాహార కార్యక్రమాలు నిరంతరాయంగా, సమర్థవంతంగా కొనసాగేందుకు దోహదపడనుంది.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్..

పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనతో ఉన్న వ్యక్తిగత విభేదాల కారణంగా సిరిసిల్లలోని బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లను రద్దు చేయడం ద్వారా స్థానిక చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కనీసం గన్నీ బ్యాగులు కూడా అందుబాటులో లేవని, ఉన్నవాటిని ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 900 రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పార్టీ ముఖచిత్రంగా ప్రాజెక్ట్ చేయాలని, ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## తృణమూల్ పార్టీలో కొనసాగుతున్న సంక్షోభం

19 మంది ఎంపీలతో కలిసి తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలని కోరేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను సోమవారంనాడు కలుసుకోనున్నట్టు రెబల్స్ గ్రూప్ ప్రకటించిన నేపథ్యంలో సుదీప్ బందోపాధ్యాయ్ ఆ గ్రూపులో కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. జూన్ 8 నుంచి టీఎంసీ అసమ్మతి ఎంపీల సంతకాల సేకరణ చేపట్టామని, 19 ఎంపీలు సంతకాలు చేశారని రెబల్ ఎంపీ చంద్ర బర్మ బసునియా వెల్లడించారు. ఇప్పటికే ఒకసారి స్పీకర్‌ను కలిసిన తాము ఈనెల 15న మరోసారి కలిసి తమ గ్రూపునే నిజమైన టీఎంసీగా గుర్తించాలని కోరనున్నట్టు చెప్పారు. ఓంబిర్లాను కలవడానికి ముందు టీఎంసీ రెబల్స్ న్యూఢిల్లీలో సమావేశం అవుతారని, అందులో పాల్గొనేందుకు 20 మంది ఎంపీలు న్యూఢిల్లీ చేరుకుంటారని అసమ్మతి వర్గ నేత ఒకరు చెప్పారు. కాగా, తిరుగుబాటు వర్గం వాదనను టీఎంసీ తోసిపుచ్చింది. వారి వాదనకు ఎలాంటి చట్టబద్ధత లేదని పార్టీ ఎంపీ మహువా మొయిత్ర తెలిపారు. పార్టీలో చీలిక ప్రొవిజన్‌ను రాజ్యాంగంలోని 91వ సవరణ తొలగించినట్టు చెప్పారు. 19 మంది 'ద్రోహులు' పార్టీకి రాజీనామా చేసి, బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేయాలని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మహువా మొయిత్ర పేర్కొన్నారు. 'ఆపరేషన్ లోటస్' పేరుతో ఫిరాయింపులకు బీజేపీ వ్యూహరచన చేసిందని, పార్టీని చీల్చాలనే ప్రయత్నం ఏమాత్రం సఫలం కాదని టీఎంసీ మరో ఎంపీ కీర్తి ఆజాద్ అన్నారు.



## పాఠశాలలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెటిపేట:** ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, మూత్రశాలలు ఇతర పూర్తి సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో విద్యార్థినీ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మైత్రి డ్రగ్స్‌లో చనిపోయిన కార్మిక కుటుంబానికి

## 80 లక్షల రూపాయల నష్టపరిహారం

### కుటుంబంలో ఒకరికి ఉద్యోగం..అంత్యక్రియలకు లక్ష రూపాయలు

### చర్చలలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య, కుటుంబ సభ్యులు

### సిఐటియు కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు



**గుమ్మడిదళ్ మున్సిపల్,:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల లోని మైత్రి డ్రగ్స్ పరిశ్రమలో వారం రోజుల క్రితం కార్మికుడు ప్రవీణ్ కుమార్ రెండవ షిఫ్ట్ లో పనిచేస్తుండగా అస్వస్థకు గురైనాడు,వెంటనే సూరారం లోని మల్లారెడ్డి హాస్పిటల్ కు తరలించడం జరిగింది, అక్కడి నుంచి నిమ్స్ కు తరలించడం జరిగింది. నిమ్స్ లో 8 రోజులపాటు చికిత్స అందించడం జరిగింది. ఈరోజు ఉదయం నాలుగు గంటలకు ప్రవీణ్ కుమార్ కార్మికుడు చనిపోవడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సిఐటియు నాయకులను సంప్రదించడం జరిగింది. సిఐటియు రాష్ట్ర సభ్యులు కే రాజయ్య , చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులు పరిశ్రమ ప్రతినిధులతోని నిమ్స్ ఆసుపత్రిలో ఈరోజు చర్చలు జరగడం జరిగింది. చర్చలలో చనిపోయిన కుటుంబానికి 80 లక్షల రూపాయలు పది రోజుల్లో చెల్లించడం ,చట్టప్రకారం రావాల్సిన ఇప్పించేటట్టుగా, అంత్యక్రియలకు మరో లక్ష రూపాయలు అలాగే కుటుంబ సభ్యుల ఒకరికి ఉద్యోగం ఇచ్చుటట్లు యజమాన్యం ఒప్పుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య మాట్లాడుతూ పరిశ్రమ యజమానముతోనే చర్చలు జరపడం జరిగిందన్నారు, చర్చలలో పై వాటిని ఒప్పుందని అన్నారు . చర్చలలో పరిశ్రమ తరపున ఎన్ శ్రీనివాసరావు, రాంప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది. పోస్టుమార్టం కోసం గాంధీ హాస్పిటల్ కు తరలించారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావుకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా, జూన్ 1 3, :** నిర్మల్ జిల్లాలో శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ దేవీదాస్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తదితర అధికారులు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశమై జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

# కార్మిక శ్రేయస్సే ధ్యేయం.. వెనకడుగు వేసేదే లేదు

### సింగరేణి సంస్థ - తెలంగాణ ప్రజల ఆస్తి

### యామక పత్రాలు అందజేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క





**మంచిర్యాల :** సింగరేణి కార్మికుల సంక్షేమంలో రాజీపడేది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో వైద్య పరంగా పనిచేయలేని సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమానికి రాష్ట్ర ఐ.టి.,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,రాష్ట్ర షెడ్యూల్ తెగలు, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల, బెల్లంపల్లి, భూపాలపల్లి, వైరా నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, సత్యనారాయణ, మలోత్ రాందాస్ నాయక్, సింగరేణి కార్మిక సంఘాల ప్రతినిధులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమంలో రాజీపడేది లేదని, సింగరేణి సంస్థ తెలంగాణ ప్రజల ఆస్తి అని, ప్రజాస్వామ్య రక్షణలో జాగరుకతతో ఉంటామని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ పునరుద్ధరణ కొరకు 70 కోట్ల రూపాయలు, మినీ లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు 74 కోట్ల 40 లక్షల రూపాయలతో పాటు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. వైద్యపరంగా పనిచేయలేని సింగరేణి ఉద్యోగులకు సంబంధించిన 335 మంది అర్హత గల అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడం జరుగుతుందని, భవిష్యత్తులో మరింత మంది అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడుకుందాం అని, తెలంగాణ ఆస్తిగా తీర్చిదిద్దుదామని తెలిపారు. సింగరేణి కార్మికులకు 1 కోటి 25 లక్షల బీమా అందించడం జరుగుతుందని, 30 వేల మంది ఒప్పంద/పొరుగు సేవల సిబ్బందికి బోనస్ అందించామని తెలిపారు. కోల్ బ్లాక్స్ లలో పూర్తి నిఘా వ్యవస్థ మధ్యలో పని జరుగుతుందని, తెలంగాణ వనరులను కాపాడతామని తెలిపారు. కోల్ బెల్ట్ ప్రాంతంలోని శాసనసభ్యులతో మాట్లాడి కార్మిక సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం, సింగరేణి సంస్థ సమన్వయంతో సింగరేణి బొగ్గు గనులను మరింత అభివృద్ధి చేసి కార్మికుల సంక్షేమం దిశగా కృషి చేస్తామని తెలిపారు."రాష్ట్ర ఐ. టి. శాఖ మంత్రి"..... మాట్లాడుతూ సింగరేణి సంస్థను, తెలంగాణ నల్ల బంగారం బొగ్గును కాపాడుకుందాం అని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మెడికల్ అన్ ఫిట్ విషయంలో పారదర్శకంగా ముందుకు వెళదామని తెలిపారు. సింగరేణి కార్మికులకు 1 కోటి 25 లక్షల రూపాయలతో పాటు ఒప్పంద/పొరుగు సేవల సిబ్బందికి 40 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి సంస్థ లాభాలలో సింగరేణి కార్మికులతో పాటు ఒప్పంద కార్మికులకు లాభాల వాటా అందించడం జరిగిందని తెలిపారు. "మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు"..... మాట్లాడుతూ నియామక పత్రాలు అందుకున్న 335 మందిలో 117 మంది మంచిర్యాల జిల్లాకు చెందిన వారు కావడం సంతోషంగా ఉందని తెలిపారు. సింగరేణి సంస్థలో మారుపేరు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ఒక కమిటీని నియమించి పర్యవేక్షించడం జరుగుతుందని, బాధితులకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉంటుందని, పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు అందించడం జరిగిందని తెలిపారు. రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగులు అందిస్తున్న కార్మికుల శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. సింగరేణి ప్రాంతాలలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను పదవీ విరమణ పొందిన కార్మికులకు అందించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్నులు వెసలుబాటు కల్పించాలని, జిల్లాలోని మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో గల శ్రీరాంపూర్ ప్రాంతంలో అర్హులకు పట్టాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు."బెల్లంపల్లి శాసనసభ్యులు" ...మాట్లాడుతూ 1992లో సింగరేణి సంస్థను 450 కోట్ల రూపాయలకు బి ఐ ఎఫ్ ఆర్ క్రిందకు పంపించడాన్ని ఆనాడు గడ్డం వెంకటస్వామి అడ్డుకొని కాపాడారని గుర్తు చేశారు. కార్మికులకు సింగరేణి లాభాలలో వాటా ఇప్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం అర్హులైన సింగరేణి కార్మిక కుటుంబ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, సింగరేణి సంస్థ అధికారులు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం పార్లమెంట్‌లో

# నిరంతరం పోరాడుతా

### సింగరేణి పెన్షన్‌ను రూ.10 వేలకు పెంచే వరకు నా పోరాటం కొనసాగుతుంది

### ఎంపీ గడ్డం వంశీకృష్ణ.. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**మంచిర్యాల జిల్లా,జూన్ 13:** సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ గళం విప్పుతూనే ఉంటానని, సింగరేణి పెన్షన్‌ను రూ.10 వేల వరకు పెంచేందుకు పార్లమెంట్‌లో బలంగా పోరాడతానని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో సింగరేణి మెడికల్ ఇన్‌వాలిడ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు డిపెండెంట్ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, సింగరేణి కార్మిక నాయకులు సీతారామయ్య, జనక్ ప్రసాద్, శ్రీ వినోద్, చారి, సింగరేణి సీఎండీ, జనరల్ మేనేజర్లు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో దివంగత కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి సంస్థను కాపాడటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. సింగరేణి కార్మికుల కోసం పెన్షన్ విధానాన్ని తీసుకురావడంలో కాకా వెంకటస్వామి కృషి మరువలేనిదని, ఆ నిర్ణయం వల్ల వేలాది మంది కార్మిక కుటుంబాలకు న్యాయం జరిగిందని అన్నారు. సమయం దొరికిన ప్రతిసారీ సింగరేణి కార్మికుల సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తుతున్నానని, భవిష్యత్తులో కూడా కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడతానని తెలిపారు. సింగరేణి పెన్షన్‌ను రూ.10 వేల వరకు పెంచేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి సవాల్ విసురుతూ, "సింగరేణి కార్మికులపై నిజంగా ప్రేమ ఉంటే వారి పెన్షన్‌ను రూ.10 వేల వరకు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం తరపున చర్యలు తీసుకునే ధైర్యం ఉందా?" అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో కార్మికులు పోరాడినందువల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని, కార్మికుల త్యాగాలు,కృషిని ఎప్పటికీ మరవకూడదని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత మానవతా దృక్పథంతో వ్యవహరించి త్వరితగతిన సహాయం అందించాలని కోరారు. సింగరేణి కార్మికుల పక్షాన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ఒక ప్రత్యేక వినతి చేస్తూ, మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించి మెడికల్ ఇన్‌వాలిడ్ కార్మికుల కుటుంబ సభ్యులకు డిపెండెంట్ ఉద్యోగాలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చివరిగా "జై సింగరేణి... జై జై సింగరేణి" అంటూ సింగరేణి కార్మికులకు తన సంఘీభావాన్ని ప్రకటించారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వృద్ధుడు మృతి



పాలకొల్లు, న్యూస్: జూన్ 13: స్థానిక టాక్సీ స్టాండ్ వద్ద గల కాలువ రేవులో స్నానానికి దిగి కుంటం వెంకటరత్నం (60) మృతి చెందాడు, పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ పృధ్వీ వారి సిబ్బందితో వెలికి తీసి పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు శవ పంచనా మా కు తరలించారు,

# జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ బడులను పెంచాలి..

## అక్రమ డిప్యుటేషన్లను సహించేది లేదు..

## పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్..

## ఘనంగా టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం..






**నల్లగొండ :** పట్టణీకరణ పారిశ్రామీకరణ కారణంగా నగరాలు, పట్టణాలకు వలసలు పెరుగుతున్న నేపథ్యంలో.. అక్కడ పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను పెంచాలని పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలోని యుటిఎఫ్ భవన్ లో సంఘం జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసా చారి అధ్యక్షతన టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల నమోదు (ఎన్‌రోల్‌మెంట్) పెంచడానికి యుటిఎఫ్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ముమ్మరంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**రాజకీయ పార్టీల మౌనం సరికాదు..**

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. నేడు అధికార, ప్రతిపక్షాల్లో ఉన్న మూడు ప్రధాన రాజకీయ పార్టీలు ప్రభుత్వ పాఠశాలల మూతపై నోరు మెదపకపోవడం శోచనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి యువ దంపతులు పట్టణాలకు వలస వెళ్తున్నారని, అందుకు తగ్గట్టుగా నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, నకిరేకల్, చండూరు వంటి పట్టణ ప్రాంతాల్లో మరిన్ని కొత్త ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. నల్లగొండ పట్టణంలో సుమారు 44 వేల మంది విద్యార్థులు చదువుతుంటే, అందులో కేవలం 5,000 మంది మాత్రమే ప్రభుత్వ బడుల్లో ఉండటం ఆలోచించాల్సిన విషయం. పట్టణంలోని బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను ఏ విధంగానైతే మోడల్‌గా అభివృద్ధి చేశారో అదే తరహాలో కేశరాజుపల్లి, రామగిరి, జేబీఎస్, అక్కలాయిగూడెం పాఠశాలలను కూడా అభివృద్ధి చేయాలి. దీనివల్ల ఆర్థికంగా వెనకబడిన, మధ్యతరగతి వర్గాల పిల్లలకు ఎంతో మేలు జరుగుతుంది. దీనిపై స్థానిక మంత్రి ప్రత్యేక చొరవ చూపాలి.

**విద్యార్థుల కోసమే సర్దుబాటు వ్యక్తిగత ప్రయోజనాలకు కాదు..**

టీచర్ల డిప్యుటేషన్ల దుమారంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన ఘాటుగా స్పందించారు. ఉపాధ్యాయుల సర్దుబాటు అనేది కేవలం విద్యార్థుల సౌకర్యార్థం మరియు అవసరం మేరకే జరగాలని, కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం చేసే అశాస్త్రీయ డిప్యుటేషన్లను పూర్తిగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కూడా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నచోటకే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని జిల్లా పరిషత్ సమావేశంలో తీర్మానం చేయించినట్లు గుర్తుచేశారు. అక్రమ డిప్యుటేషన్లపై టీఎస్ యుటిఎఫ్ గట్టి పోరాటం చేస్తుందని, అవసరమైతే ప్రజలను సమీకరించి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

**పీఆర్సీ ప్రకటించాలి హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలి..**

సమావేశంలో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలు తెరిచే నాటికే విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు (యూనిఫార్మ్), ప్రభుత్వం నాడు వాగ్దానం చేసిన విధంగా షూస్‌తో కూడిన కిట్లను అందించాలన్నారు. నల్లగొండ జిల్లాకు మంజూరైన 124 ప్రీ-ప్రైమరీ సెక్షన్లకు అవసరమైన ఇన్‌స్ట్రక్టర్లు, ఆయా పోస్టులను తక్షణమే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ఉద్యోగ, ఉపాధ్యాయుల కోసం 'హెల్త్ కేర్ ట్రస్ట్' ఏర్పాటు చేసి విధివిధానాలు ఖరారు చేయాలని, కొత్త పీఆర్సీ (ౠ=జ) నివేదికను తెప్పించుకుని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**జూలైలోనే బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలి..**

మరో రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను జూలై నెలలోనే చేపట్టాలని కోరారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న రెగ్యులర్ ఎంఈఓ (వీజూ), డిప్యూటీ డీఈఓ, డీఈఓ (ఐజూ) పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకేసారి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని పునఃప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీఎస్ యుటిఎఫ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మహాసభల్లో రాష్ట్ర పూర్వ కార్యదర్శి జి. నాగమణి, ఎడ్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జి. అరుణ, జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, నలపరాజు వెంకన్న, ఆడిట్ కమిటీ సభ్యులు భాను ప్రకాష్, మధుసూదన్, వివిధ కమిటీల కన్వీనర్లు పగిడిపాటి నరసింహ, ప్రభాకర్, బి. సురేందర్ రెడ్డి, ఎరనాగుల సైదులు, శ్యాం కుమార్, శ్రీలత, వరలక్ష్మి, రాగి రాకేష్ మరియు వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన చెరుకు రసం లోటాలు లోటాలు తాగేస్తున్నారా?



ఎన్ని నీళ్లు తాగినా సరే దాహం మాత్రం తీరదు.. రోడ్డు పక్కన కనిపించే చెరుకు రసం తాగకుండా ఉండలేం... కానీ ఆ చెరుకు రసం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువ.. అవేంటో తెలుసుకుందాం! వేసవి ఎండల నుంచి ఉపశమనం కోసం చల్లని చెరకు రసం తాగడం అందరికీ ఇష్టమే. రోడ్డు పక్కన దొరికే ఈ తాజా రసం శరీరానికి వెంటనే శక్తిని ఇస్తుంది. డీహైడ్రేషన్ వంటి సమస్యల నుండి రక్షిస్తుంది. అయితే, ఏమరపాటుగా లోటాలు లోటాలు తాగేస్తే మాత్రం నేరుగా ఆస్పత్రి పాలు కావాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ాబస్త్రుుతీష్ఖుఅవ జీబఊషివ: వేసవి ఎండల నుంచి ఉపశమనం కోసం చల్లని చెరకు రసం తాగడం అందరికీ ఇష్టమే. రోడ్డు పక్కన దొరికే ఈ తాజా రసం శరీరానికి వెంటనే శక్తిని ఇస్తుంది. డీహైడ్రేషన్ వంటి సమస్యల నుండి రక్షిస్తుంది. అయితే, ఏమరపాటుగా లోటాలు లోటాలు తాగేస్తే మాత్రం రోడ్డు పక్కన అమ్మే రసంలో మరికొన్ని భయంకరమైన కోణాలు ఉన్నాయి...దఎతీ /గభయంకరమైన బ్యాక్టీరియా: రోడ్డు పక్కన గడలను సరిగ్గా కడగకపోవడం వల్ల వాటిపై ఉండే 'కొలిఫార్మ్' బ్యాక్టీరియా రసంలో కలుస్తుంది. దీనివల్ల వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్ వంటి ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది. కేవలం చక్కెర స్థాయిలే కాదు, రోడ్డు పక్కన అమ్మే రసంలో మరికొన్ని భయంకరమైన కోణాలు ఉన్నాయి...భయంకరమైన బ్యాక్టీరియా: రోడ్డు పక్కన గడలను సరిగ్గా కడగకపోవడం వల్ల వాటిపై ఉండే 'కొలిఫార్మ్' బ్యాక్టీరియా రసంలో కలుస్తుంది. దీనివల్ల వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్ వంటి ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది.

రసంలో వాడే ఐస్ గడ్డలు ఏ నీటితో తయారయ్యాయో తెలియదు. కలుషిత నీటితో చేసిన ఐస్ వల్ల కలరా, హెపటైటిస్ వంటి కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. రసంలో వాడే ఐస్ గడ్డలు ఏ నీటితో తయారయ్యాయో తెలియదు. కలుషిత నీటితో చేసిన ఐస్ వల్ల కలరా, హెపటైటిస్ వంటి కాలేయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చెరకు రసం తీసిన 15 నిమిషాల లోపే తాగాలి. అంతకంటే ఎక్కువ సేపు బయట ఉంచితే రసం రంగు మారి విషతుల్యంగా మారుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను దెబ్బతీస్తుంది. చెరకు రసం తీసిన 15 నిమిషాల లోపే తాగాలి. అంతకంటే ఎక్కువ సేపు బయట ఉంచితే రసం రంగు మారి విషతుల్యంగా మారుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను దెబ్బతీస్తుంది. హై అలర్ట్! చెరకు రసంలో సహజ చక్కెర (సుక్రోజ్) చాలా ఎక్కువ. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచుతుంది. ఢిల్లీలోని శ్రీ బాలాజీ యాక్షన్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు డాక్టర్ సాకేత్ కాంత్ దీనిపై కీలక సూచనలు చేశారు. మధుమేహ బాధితులు – హై అలర్ట్! చెరకు రసంలో సహజ చక్కెర (సుక్రోజ్) చాలా ఎక్కువ. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచుతుంది. ఢిల్లీలోని శ్రీ బాలాజీ యాక్షన్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్ నిపుణులు డాక్టర్ సాకేత్ కాంత్ దీనిపై కీలక సూచనలు చేశారు. అదుపులో లేని మధుమేహం ఉన్నవారు దీనికి దూరంగా ఉండటమే శ్రేయస్కరం. రసంలోని చక్కెర వేగంగా రక్తంలో కలుస్తుంది.దఎతీ /గనిపుణుల సలహా: షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉన్నవారు, డాక్టర్ అనుమతితో చాలా తక్కువ పరిమాణంలో మాత్రమే తీసుకోవాలి. అదుపులో లేని మధుమేహం ఉన్నవారు దీనికి దూరంగా ఉండటమే శ్రేయస్కరం.

## పప్పు తినొద్దు.. వీరికి విషంతో సమానం!

అన్నంలో ఎర్ర కందిపప్పు కలిపి తింటే ఆ రుచే వేరు. ఈ పప్పు వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ప్రోటీన్లు పుష్కలంగా ఉండి, కేలరీలు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలని ఆశించే వారు తమ ఆహారంలో దీనిని తప్పనిసరిగా చేర్చుకోవచ్చు. కండరాల నిర్మాణానికి కూడా ఇది ఎంతో దోహదపడుతుంది. దశాబ్దాలుగా ఈ పప్పు ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఉడకబెట్టినా, వేయించినా లేదా రాత్రంతా నానబెట్టినా.. ఈ పోషక పప్పు రకరకాల రుచుల్లో అలరిస్తుంది. అన్నం, పప్పు కలయికకు సాటి మరొకటి లేదు. ప్రోటీన్ల నిలయమైన ఈ పప్పును అనారోగ్యం నుండి కోలుకునే సమయంలో తీసుకోవచ్చు. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని ఇది నియంత్రిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడం, రక్తహీనతను తగ్గించడం దీని ప్రత్యేకత. గుండె జబ్బులు రాకుండా చూడటమే కాకుండా.. చర్మం మెరవడానికి, ఎముకల పటిష్టతకు కూడా ఇది మేలు చేస్తుంది. ఇన్ని ఉపయోగాలు ఉన్న ఈ పప్పు కొన్ని సందర్భాల్లో చాలా హానికరం కావచ్చని ఆయుర్వేద నిపుణురాలు దీక్షా భవసర్ చెబుతున్నారు. మీరు నిర్లక్ష్యంగా ఉంటే ఆరోగ్య సమస్యలు పెరిగే ప్రమాదం ఉంది. మీకు యూరిక్ యాసిడ్ సమస్య ఉంటే ఈ పప్పుకు దూరంగా ఉండటం మంచిది. ఇందులో ప్యూరిన్లు ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగి కీళ్ల నొప్పులు తీవ్రమవుతాయి.


## ఉదయం లేవగానే మీలో ఈ లక్షణాలు కనిపిస్తే ప్రెగ్నెన్సీయేనట..



స్త్రీ జీవితంలో మాతృత్వం ఒక మధురమైన అనుభూతి. చాలా మంది మహిళలు గర్భం దాల్చిన విషయం పీరియడ్స్ ఆగిపోయే వరకు గుర్తించలేరు. అయితే పీరియడ్స్ మిస్ కావడానికి ముందే శరీరం కొన్ని సున్నితమైన సంకేతాలను పంపిస్తుంది. ఈ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే ప్రెగ్నెన్సీని నిర్ధారించుకోవడం సులభం అవుతుంది. నిపుణులు సూచిస్తున్న ఆ 6 ప్రధాన లక్షణాలు ఇక్కడ ఉన్నాయి. స్త్రీ జీవితంలో మాతృత్వం ఒక మధురమైన అనుభూతి. చాలా మంది మహిళలు గర్భం దాల్చిన విషయం పీరియడ్స్ ఆగిపోయే వరకు గుర్తించలేరు. అయితే పీరియడ్స్ మిస్ కావడానికి ముందే శరీరం కొన్ని సున్నితమైన సంకేతాలను పంపిస్తుంది. ఈ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే ప్రెగ్నెన్సీని నిర్ధారించుకోవడం సులభం అవుతుంది. నిపుణులు సూచిస్తున్న ఆ 6 ప్రధాన లక్షణాలు ఇక్కడ ఉన్నాయి. వికారం, వాంతులు.... ఉదయాన్నే నిద్రలేవగానే వికారంగా అనిపించడం గర్భధారణ ప్రాథమిక లక్షణం. శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల వాసనల పట్ల సున్నితత్వం పెరుగుతుంది. ఆహారం చూసినా, వండినా వాంతులు వచ్చేలా అనిపిస్తుంది. ఉదయాన్నే నిద్రలేవగానే వికారంగా అనిపించడం గర్భధారణ ప్రాథమిక లక్షణం. శరీరంలో హార్మోన్ల మార్పుల వల్ల వాసనల పట్ల సున్నితత్వం పెరుగుతుంది. ఆహారం చూసినా, వండినా వాంతులు వచ్చేలా అనిపిస్తుంది. శరీరంలో 'ప్రొజెస్టెరాన్' హార్మోన్ స్థాయిలు పెరగడం వల్ల విపరీతమైన అలసట కలుగుతుంది. చిన్న పని చేసినా శక్తి కోల్పోయినట్టు అనిపించడం, రోజంతా నిద్ర వస్తున్నట్టు ఉండటం గర్భం దాల్చిన సంకేతాలు.

## లవంగం నీళ్లు తాగితే ఏం జరుగుతుందో తెలుసా?

శరీరంలో జరిగే మార్పులు ఇవే! వరుసగా పది రోజుల పాటు లవంగం నీళ్లు తాగితే ఏం జరుగుతుందో తెలుసా? శరీరంలో ఎలాంటి మార్పులు జరుగుతాయో ఇప్పుడు ఇక్కడ చదివి తెలుసుకోండి! వంటింట్లో సులభంగా దొరికే పోపు దినుసుల్లో లవంగం ప్రాముఖ్యత విభిన్నం. కేవలం సువాసన కోసమే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా లవంగాలు అద్భుతాలు చేస్తాయి. ప్రతిరోజూ ఉదయం పరగడుపున లవంగం నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. వరుసగా పది రోజుల పాటు ఈ అలవాటు చేసుకుంటే కలిగే ఫలితాలు ఇక్కడ చూడండి. వంటింట్లో సులభంగా దొరికే పోపు దినుసుల్లో లవంగం ప్రాముఖ్యత విభిన్నం. కేవలం సువాసన కోసమే కాకుండా, ఆరోగ్య పరంగా కూడా లవంగాలు అద్భుతాలు చేస్తాయి. ప్రతిరోజూ ఉదయం పరగడుపున లవంగం నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. వరుసగా పది రోజుల పాటు ఈ అలవాటు చేసుకుంటే కలిగే ఫలితాలు ఇక్కడ చూడండి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: లవంగం నీళ్లు తాగడం వల్ల లాలాజలం ఉత్పత్తి పెరుగుతుంది. ఇది ఆహారం త్వరగా అరగడానికి సహాయపడుతుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు క్రమంగా తగ్గిపోతాయి. జీర్ణ వ్యవస్థ చురుగ్గా మారి మలబద్ధకం నివారణ అవుతుంది. లవంగం నీళ్లు తాగడం వల్ల లాలాజలం ఉత్పత్తి పెరుగుతుంది. ఇది ఆహారం త్వరగా అరగడానికి సహాయపడుతుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు క్రమంగా తగ్గిపోతాయి.



EDITED , PRINTED, PUBLISHED & OWNED BY PRINTED AND PUBLISHED BY MAHESH ETABONIA ON BEHALF OF NETI PRASTAVANAM MEDIA NETWORK , HNO-14-249/1/37 SAI NAGAR COLONY,MEDCHAL(V) MEDCHAL MALIKAJGIRI, -501401 at 14-249/1/37 Sai Nagar Colony, MEDCHAl, TELANGANA STATE , EDITOR : MAHESH ETABONIA :9908086026 Website : https://netiprasthanam.in/